# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లోకి..

■ ఎమ్మెల్యే మర్రి, మాజీ మంత్రి నాగం సమక్షంలో చేరికలు



తాడూరులో ఎమ్మెల్యే మర్రి, నాగం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

తాడూరు, నవంబర్ 8 : మండలంలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ కరుణాకర్, చర్లతిరుమలాపూర్ ఎంపీటీసీ సుశీల, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, చంటితో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డిల సమక్షంలో బుధవారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి స్వగృహంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా తాడూరుకు చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి తనయుడు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్‌లో బీఆర్‌ఎస్‌లో చేరారు. మండలంలోని యాదిరెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే మర్రి సమక్షంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో 200ల మందికి పైగా చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి చేస్తున్న వివిధ రకాల అభివృద్ధి పథకాలతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సందర్భంగా వారి అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, సర్పంచ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఆంజనేయులు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు యార రమేశ్, నాయకులు ఉన్నారు.

### వెంకన్న ఆలయంలో మర్రి పూజలు

బిజినేపల్లి, నవంబర్ 8 : మండలంలోని వట్టెం అడ్డగట్టిపై వెలసిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, సతీమణి జమునలు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వెంకన్నను దర్శించుకుని అర్చనలు, అభిషేకాలు చేశారు. ఈ నెల 30న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల కోసం నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే మర్రిని పూల మాలలు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, నాగం శశిధర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కురుమయ్య, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, పులేందర్‌రెడ్డి ఉన్నారు.



తాడూరులో మర్రి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు..



బిజినేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

### బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

బిజినేపల్లి, నవంబర్ 8 : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిమ్మల ప్రచారాన్ని నిర్వహించారు. తొమ్మిదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తెలంగాణలో మళ్లీ కష్టాలు మొదలవుతాయని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కాబట్టి మూడోసారి కారు గుర్తుకు ఓటు వేసి మర్రి జనార్దన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

### బీఆర్‌ఎస్‌లోకి చేరికలు

తిమ్మాజిపేట, నవంబర్ 8 : మండలంలో బీఆర్‌ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. బుధవారం మండలంలోని ఆవంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ నాయకులు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కలిసి ఆయన సమక్షంలో 50 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గులాబీ కండువా వేసి ఎమ్మెల్యే వారికి స్వాగతం పలికారు.

## నాగర్‌కర్నూల్‌లో 9 మంది నామినేషన్లు

నాగర్‌కర్నూల్, నవంబర్ 8 : నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గంలో బుధవారం 9 మంది నామినేషన్లు వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి వెల్లడించారు. 6వ రోజు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి జాడి స్వామి, బీఆర్‌ఎస్ పార్టీ నుంచి మర్రిజనార్దన్‌రెడ్డి (2) సెట్ల నామినేషన్లు వేయగా ఆయన సతీమణి మర్రి జమున బీఆర్‌ఎస్ తరఫున ఒక సెట్ నామినేషన్ వేశారు. అదేవిధంగా భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమ్యైక్యత కేంద్రం మార్క్సిస్ట్ లెనినిస్ట్ పార్టీ నుంచి కడుకుంట్ల జానకి రాంరెడ్డి, ఇండియన్ కాంగ్రెస్ పార్టీ నుంచి కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి తరఫున దామోదర్‌రెడ్డి ఒకసెట్ నామినేషన్ వేశారు. భారత సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్ట్ పార్టీ నుంచి మిద్దె రాములు, స్వతంత్ర అభ్యర్థులుగా ముడావత్ బాలరాజు, చీమర్ల రాజేశ్వర్‌రెడ్డి, నరిగే నరేందర్‌లు నామినేషన్ వేశారు.

## జిల్లాలో చెక్‌పోస్టుల నుంచి రూ.2.8 కోట్లు సీజ్

● ఎస్పీ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, నవంబర్ 8 : ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద తనిఖీల్లో నగదు, మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వైభవ్ రఘునాథ్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు చెక్‌పోస్టుల నుంచి వెళ్లిన వాహనాల్లో తనిఖీలు నిర్వహించి 275 మందితో రూ.2కోట్ల8లక్షల60వేలు సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 3811 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని, 914 మందిని బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. ఇంకా అనుమతులు లేకుండా తీసుకెళ్తున్న 3 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎన్నికలకోడ్ అమల్లో ఉన్నందున చెక్‌పోస్టుల్లో 24 గంటల పాటు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మద్యంలో 2596 లీటర్ల బీర్లు, ఐఎంఎఫ్‌ఎల్ సీజ్ చేశామన్నారు. వీటి విలువ రూ.20లక్షల4వేల686 ఉంటుందన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

తెలకపల్లి, నవంబర్ 8 : మండలంలో బుధవారం పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. తెలకపల్లి నుంచి లింగాలకు వెళ్లే రోడ్డులో పోలీసులు ఈ వాహనాల తనిఖీను చేపట్టారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ హన్మంతరావు వాహనాన్ని కూడా పూర్తిస్థాయిలో తనిఖీ చేశారు. డబ్బులు గాని ఇతర వస్తువులు లేక పోవడంతో వదిలిపెట్టారు. గత కొద్ది రోజులుగా తనిఖీలు కొనసాగుతున్నాయి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేయాలి

■ ఏ-గ్రేడ్‌కు క్వింటా రూ.2,203

■ అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్, నవంబర్ 8 : వానా కాలం వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సీతారామారావు ఆదేశించారు. బుధవారం ఉదయం నాగర్‌కర్నూల్ ఐడీవోసీ ప్రజావాణి హాల్లో వానా కాలం ధాన్యం కొనుగోలుపై వ్యవసాయ, మార్కెటింగ్, సహకార సంఘం, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఐకేపీ, పీఏసీసీఎస్ ధాన్యం కొనుగోలు ఇంచార్జిలు, రైస్‌మిల్ అసోసియేషన్, వ్యవసాయశాఖ అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. జిల్లాలో త్వరలో వరి కోతలు ప్రారంభమవుతాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఈసారి ఎ-గ్రేడ్ రకం వరి క్వింటాకు రూ.2,203, సాధారణ రకం ధాన్యానికి రూ.2,183 కేటాయించారన్నారు. వానా కాలం సాగుద్వారా జిల్లాలో 1.20లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అంచనాలు వేశారన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో 216 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, అయితే ఇవి అవసరాన్ని బట్టి ప్రారంభిస్తామన్నారు. అయితే అందుకు ఒక ప్రణాళిక ఉండాలని సూచించారు. ఐకేపీ నుంచి 12 సహకార సంఘం ద్వారా 204 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. వరికోతను రైతులు అందరూ ఒకేసారి కాకుండా విడుతల వారీగా వరికోత చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ విస్తరణాధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖాధికారి నర్సింగరావు, వ్యవసాయశాఖ ఇంఛార్జి అధికారి చంద్రశేఖర్, సివిల్ సప్లై అధికారి స్వామి, కిరణ్, డీసీవో పత్యానాయక్, డీఎం సివిల్ సప్లై బాలరాజు, రైస్‌మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం అవగాహన పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్, అధికారులు

### మేలైన బీరపంటను ఎంచుకోవాలి

బిజినపల్లి, నవంబర్ 8 : రైతులు బీర పంట వేసే ముందు మేలైన రకాలను ఎంచుకొని వేసుకోవాలని శాస్త్రవేత్త ఆదిశంకర అన్నారు. బుధవారం మండలంలోని పాలెం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రంలో ఖానాపూర్ గ్రామ రైతులకు బీర పంట సమగ్ర సాగు యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేలైన బీర రకాల ఎంపిక, పందిరి నిర్మాణం, డ్రిప్, మల్చింగ్ విధానంలో బీరసాగు, డ్రిప్ ద్వారా సస్యరక్షణ యాజమాన్య పద్ధతులను వివరించారు. రైతులు ప్రస్తుతం కూరగాయ మిర్చి పంటల్లో ఎదురైన సమస్యలు, సందేహాలను నివృత్తి చేశారు.

### బెల్టు దుకాణంపై దాడి

తిమ్మాజిపేట, నవంబర్ 8 : మండలంలో బుధవారం ఆవంచ గ్రామంలో అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న బెల్టు దుకాణంపై దాడిచేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 6.5లీటర్ల స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### పాఠశాలకు ఎల్‌ఈడీ బల్బుల బిగింపు

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబర్ 8 : జిల్లా కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో కొత్త ఎల్‌ఈడీ బల్బులను మున్సిపల్ శాఖాధికారులు బుధవారం ఏర్పాటు చేశారు. బల్బులకు మరమ్మతులు చేయడంతో పాటుగా కొన్నింటిని కొత్తగా బిగించారు. ఈ సందర్భంగా ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

### మందులపై జాగ్రత్తలు తీసుకోవాలి

బిజినేపల్లి, నవంబర్ 8 : క్రిమి సంహారక మందుల పిచికారి సమయంలో జాగ్రత్తలను తీసుకుంటే ఎలాంటి సమస్యలు దరి చేరవని శాస్త్రవేత్త శైల అన్నారు. బుధవారం మండలంలోని పాలెం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు క్రిమిసంహారక మందుల పిచికారి చేసేటప్పుడు చేపట్టాల్సిన జాగ్రత్తలపై శిక్షణను ఇచ్చారు. రసాయనాల పిచికారి సమయంలో తగు జాగ్రత్తలు రక్షణ వస్త్రాలు ప్రధానంగా మాస్క్, తలకు షీల్డ్, టోపీ, చేతికి గ్లోవ్స్, బూట్లు ధరించడం వల్ల, రసాయనాల వల్ల కలిగే శ్వాస కోస సంబంధ, ఇతర అనారోగ్య సమస్యలను చాలావరకు అరికట్ట వచ్చన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794